# మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

**మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరా నికి 6, 7, 8 మరియు 9వ తరగతిలో (ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు) ప్రవేశం కొరకు సమాచారము**

1,మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను 6, 7, 8, మరియు 9వ తరగతులలో (ఇంగ్లీషు మీడియం) స్టేట్ సిలబస్‌లో ఖాళీ సీట్లకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి మరియు ఓ.సి./ఇబిసి అభ్యర్థుల నుండి ప్రవేశానికి దరఖాస్తులు కోరడమైనది. ప్రవేశ పరీక్ష తేది **20.04.2025, ఆదివారం నాడు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా జిల్లా కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడును.**

## ప్రవేశమునకు అర్హత :

- 6వ తరగతి లో ప్రవేశము కోరు **విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం.లో** 5వ తరగతి చదివి **ఉండాలి** మరియు 31/08/2025 నాటికి 12 సంవత్సరాలకు మించకుండా, 10 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.
- 7 వ తరగతి లో ప్రవేశము కోరు **విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం.లో** 6వ తరగతి చదివి **ఉండాలి** మరియు 31/08/2025 నాటికి 13 సంవత్సరాలకు మించకుండా, 11 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.
- 8 వ తరగతి లో ప్రవేశము కోరు **విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం.లో** 7వ తరగతి చదివి **ఉండాలి** మరియు 31/08/2025 నాటికి 14 సంవత్సరాలకు మించకుండా, 12 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.

- **9వ తరగతికి: 31/08/2025 నాటికి 15 సంవత్సరాలకు మించకుండా, 13 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**
- **విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023 -24 మరియు 2024-25 విద్యా సంవత్సరములలో నిరవధికంగా విద్యను అభ్యసించి ఉండవలెను.**
- జిల్లాలోని గురుకుల పాఠశాలలో ప్రవేశానికి పాత జిల్లాలోని ఏదైనా పాఠశాలల్లో చదువుతూ ఉండాలి.

**ఆదాయ పరిమితి:** విద్యార్థుల తల్లిదండ్రులు/సంరక్షకుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ.1,50,000/- పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2,00,000/- కు మించరాదు.

- విద్యార్థుల ఎంపికకు పాత జిల్లా ఒక యూనిట్‌గా పరిగణించబడుతుంది.

6. **ప్రవేశ పరీక్ష:** ప్రవేశ పరీక్ష తెలుగు, లెక్కలు, పరిసరాల విజ్ఞానం (సైన్సు మరియు సాంఘిక శాస్త్రం) లలో

***6వ తరగతి ప్రవేశ పరీక్షకు, 5వ తరగతి సిలబస్***
***7వ తరగతి ప్రవేశ పరీక్షకు, 6వ తరగతి సిలబస్***
***8వ తరగతి ప్రవేశ పరీక్షకు, 7వ తరగతి సిలబస్***
***9వ తరగతి ప్రవేశ పరీక్షకు, 8వ తరగతి సిలబస్***

2 గంటల వ్యవధిలో 100 మార్కులకు (తెలుగు-15, లెక్కలు-30, సామాన్య శాస్త్రం-15, సాంఘీక శాస్త్రం-15, ఇంగ్లీషు-25 మార్కులతో) ఆబ్జెక్టివ్ టైపులో ఉంటుంది.

- జవాబులను ఓ.యం.ఆర్. షీట్‌లో గుర్తించాలి.
- విద్యార్థుల కోసం నమూనా ప్రశ్నాపత్రం మరియు నమూనా ఓ.యం.ఆర్. జవాబు పత్రంను పట్టిక-1లో ఇవ్వబడినది.
- పరీక్ష ప్రశ్నాపత్రం తెలుగు మరియు ఇంగ్లీషులో ఉంటుంది.

7. **పరీక్షా కేంద్రం:** విద్యార్థినీ విద్యార్థులకు వారి సొంత జిల్లాలో మాత్రమే పరీక్ష నిర్వహించబడును. పరీక్షా కేంద్రం వివరాలు హాల్‌టిక్కెట్‌లో ఇవ్వబడును.
8. **పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక విధానం:** అర్హులైన అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్, ప్రత్యేక కేటగిరి (అనాధ) మరియు అభ్యర్థి కోరిన పాఠశాల ప్రాధాన్యతల ఆధారంగా ఎంపిక చేయబడును.

## రిజర్వేషన్

| ప్రాఠశాల కేటగిరి | బిసి | | | | | | ఎస్‌సి | ఎస్‌టి | ఇబిసి/ ఇతరులు | అనాథలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఎ | బి | సి | డి | ఇ | MBC | | | | | |
| బిసి గురుకుల పాఠశాల | 15% | 25% | 3% | 17% | 10% | 5% | 15% | 5% | 2% | 3% | 100% |

- ఎంపికలో సమానమైన ర్యాంకు ఒకరికంటే ఎక్కువమందికి వచ్చినప్పుడు పుట్టిన తేది, గణితంలో మరియు పరిసరాల విజ్ఞానంలో పొందిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారు.
- ఏదేని రిజర్వేషన్ కేటగిరిలో అభ్యర్థులు లేని యెడల అట్టి రిజర్వేషన్ ఖాళీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు కేటాయిస్తారు.
- ప్రత్యేక కేటగిరీలకు సంబంధించిన (అనాథ) ఖాళీలు మిగిలినచో అట్టి ఖాళీలను తదుపరి రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు మెరిట్ ప్రాతిపదికన కేటాయిస్తారు.
- జిల్లాల వారీగా, ఖాళీల వివరాలు పట్టిక-2లో ఇవ్వబడినవి.
- ఎంపికైన విద్యార్థులు ప్రవేశానికి అర్హులు కానిచో అట్టి ప్రవేశాన్ని నిరాకరించుటకు సంస్థకు అధికారం ఉంది.
- ప్రవేశానికి ఎంపికైన విద్యార్థుల హాల్ టిక్కెట్లు నెంబర్లు **www.mjptbcwreis.telangana.gov.in** or **https://mjptbcadmissions.org** సంస్థ వెబ్‌సైట్‌లో తేది **15.04.2025 నాటికి** ఉంచబడతాయి.
- ప్రవేశానికి ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే సంక్షిప్త సందేశాలు ఫోన్ ద్వారాపంపబడును.
- అడ్మిషన్ ప్రక్రియ **31.07.2025** తో ముగియబడును. ఈ తేది తదుపరి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు అనుమతించబడవు.

9. **దరఖాస్తు చేయు విధానం:**

- అభ్యర్థులు పై అర్హతలు పరిశీలించుకొని సంతృప్తి చెందిన తరువాత ఏదేని (PAYMENT GATEWAY) తెలంగాణ ఆన్‌లైన్‌కి ప్రాథమిక వివరాలతో (విద్యార్థి పేరు, పుట్టిన తేది, తండ్రి/సంరక్షకుని మొబైల్ నెం|| రూ. 150/- చెల్లించిన తరువాత ఒక జర్నల్ నెంబరు ఇవ్వబడుతుంది. జర్నల్ నెంబరు పొందినంత మాత్రాన దరఖాస్తు చేసుకొన్నట్లు కాదు. అది కేవలం దరఖాస్తు రుసుము చెల్లించినట్లు తెలియజేయు నెంబరు మాత్రమే.
- ఆ జర్నల్ నెంబరు ఆధారంగా ఏదేని ONLINE (ఆన్‌లైన్)/ఏదేని ఇంటర్‌నెట్ సెంటరు నుండి ***సంస్థవెబ్‌సైట్* *www.mjptbcwreis.telangana.gov.in*** or **https://mjptbcadmissions.org**

ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ జర్నల్ నెంబరును పరీక్ష ఫీజు చెల్లించిన వివరాలకు కేటాయించిన స్థలం (కాలమ్)లో నమోదు చేయవలెను.

- *గడువు:* ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను తేది **06.03.2025 నుండి తేది 31.03.2025** వరకు చేసుకోవచ్చును.
- ఆన్‌లైన్‌లో దరఖాస్తును పంపిన తరువాత ఒక రిఫరెన్స్ నెంబరు ఇవ్వబడును. నింపిన దరఖాస్తు నమూనా కాపీని ప్రింట్ తీసుకొని ఉంచుకోవాలి.
- దరఖాస్తును ఇంటర్నెట్ ద్వారా నింపడానికి ముందుగా నమూనా దరఖాస్తును పూరించి, ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోను స్కాన్ చేసి, అప్‌లోడ్ చేయవలెను.
- దరఖాస్తు చేయు సమయానికి అభ్యర్థి వద్ద కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ప్రత్యేక కేటగిరి ధృవీకరణ, స్టడీ మరియు బోనఫైడ్ సర్టిఫికెట్, పుట్టిన తేదీ మొదలగు ధృవపత్రాలు (ఒరిజినల్) పొంది యుండాలి. ఒకవేళ దరఖాస్తు సమయానికి లేని యెడల అట్టి వారు పైన తెలిపిన ధృవీకరణ పత్రాలు ప్రవేశ సమయానికల్లా పొందియుండాలి. ధృవపత్రాల ఒరిజినల్స్ ప్రవేశ సమయంలో సమర్పించాలి. లేని యెడల విద్యార్థి ఎంపిక కాబడిననూ ప్రవేశం కల్పించబడదు.
- ఆన్‌లైన్‌లో కాక నేరుగా సంస్థకు కానీ, గురుకుల పాఠశాలకు గానీ మరియు ఇ-మెయిల్ ద్వారా గానీ పంపిన దరఖాస్తులను పరిశీలించరు. అట్టి అభ్యర్థులను పరీక్షకు అనుమతించరు.
- **<u>హాల్‌టిక్కెట్లు:</u>** పరీక్ష తేదికి 7 రోజుల ముందుగా తమ రిఫరెన్స్ నెంబరు ద్వారా హాల్ టిక్కెట్లు దగ్గరలోని ఏదేని ఇంటర్నెట్/ఆన్‌లైన్ సెంటరు నుండి డౌన్‌లోడ్ చేసుకొవచ్చును.
- హాల్‌టికెట్లు పోస్టులోగానీ, నేరుగా కాని అభ్యర్థులకు పంపబడవు. కేవలం ఇంటర్నెట్ ద్వారా మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- అర్హత లేని అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించరు.
- *<u>జిల్లాల వారీగా, తరగతుల వారీగా, కేటగిరి వారీగా ఖాళీల వివరాలను అనుబంధం-2 లో చూడగలరు.</u>*
- *<u>ఏ కేటగిరిలో ఖాళీలు ఉన్నాయో, అట్టి కేటగిరీ వారే దారఖాస్తు చేసుకోగలరు. వేరే కేటగిరీల వారు దారఖాస్తు చేయరాదు. ఒక వేళ చేసినచో సంస్థకు ఎటువంటి సంబంధం లేదు.</u>*

**10. దరఖాస్తు నింపుటలో అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలు:**

- దరఖాస్తును ఆన్‌లైన్‌లో నింపడానికి ముందుగా నమూనా దరఖాస్తును నింపుకోవాలి.
- పరీక్షా కేంద్రాన్ని వారి సొంత జిల్లాను మాత్రమే ఎంపిక చేయాలి.

- పాఠశాల ప్రాధాన్యతా క్రమము ఎంచుకోవడానికి ముందు పాఠశాలల పట్టికను చూసుకొని నింపాలి.
- పాస్‌పోర్టు సైజు ఫోటోను సిద్ధంగా ఉంచుకోవాలి.
- దరఖాస్తులను నింపునపుడు అభ్యర్థి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయవలెను.
- దరఖాస్తు నింపుటలో జరుగు పొరపాట్లకు అభ్యర్థియే పూర్తి బాధ్యత వహించాలి. తదుపరి ఏ విధమైన మార్పులు చేయబడవు.
- ఒకసారి దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత ఎలాంటి మార్పులకు తావులేదు. కావున దరఖాస్తును అప్‌లోడ్ చేయుటకు ముందే అన్ని వివరాలు సరిచూసుకోవాలి.
- ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రాన ప్రవేశానికి అర్హులు కారు.
- ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, కేటాయించిన సీట్లలో రిజర్వేషన్ అమలు చేయబడును.
- ఆయా జిల్లాల విద్యార్థినీ విద్యార్థులు ఆయా పాఠశాలలలో ప్రవేశానికి అర్హులు, ఒక పాఠశాల నుండి వేరొక పాఠశాలకు ఎట్టి పరిస్థితిలో బదిలీ చేయబడరు.
- ఇంకా ఏమైనా వివరాల కొరకు దగ్గరలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయము నందు సంప్రదిచగలరు.
-

మీ విశ్వాసంతో,

Sd/-B. సైదులు,IFS.,

**కార్యదర్శి,**

**మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల**

**సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ,** హైదరాబాద్.

మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయం, రూం. నెం. 206, 2వ అంతస్తు, డి. ఎస్. ఎస్. భవన్ మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్, ఫోన్ నెం **040-23328266.**

జాయింట్ సెక్రటరీ
04/03/2025
MJPTBCWREIS